
www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 29 డిసెంబర్ 2022




చాందస భావజాలంతో మహిళలు అణచివేత

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి


మాట్లాడుతున్న ఐద్వా నేతలు

ప్రజాశక్తి-నెల్లూరు
దేశంలో కులమతాల చాందస భావజాలాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఈ భావాలే మహిళల అణిచివేతకు ప్రధాన కారణమవుతున్నాయని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి అన్నారు. బుధవారం నెల్లూరు నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్ ఆవరణలో 13వ ఐద్వా అఖిల భారత మహాసభల జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 13 జెండాలను ఆవిష్కరణ అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం అఖిల భారత 13వ మహాసభలు తిరువేంద్రం 6 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించుకుంటున్న మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ అన్ని ప్రాంతాల్లో స్థానిక శాఖల ఆధ్వర్యంలో 13 ఐద్వా జెండాలను ఆవిష్కరించాలని మహిళా సంఘం పిలుపు నిచ్చిందన్నారు. దేశంలో ఉన్నటువంటి కోటి మంది సభ్యులకు ప్రతినిధులుగా వెయ్యి మంది ఈ మహాసభలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దేశంలో మహిళలు ప్రధానంగా ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అసమానతలకు గురవుతు న్నారన్నారు. అధికారంలోని ప్రభుత్వమే సాంప్రదాయ భావజాలాన్ని విస్తరింప జేస్తున్నందు వల్ల సమస్యలు పెరుగుతున్నాయన్నారు. ఆ క్రమంలో ఇటీవల కాలంలో శ్రద్ధావాకర్ యదిపోయిన తరువాత మహారాష్ట్రలో ఒక కమిటీని ఏర్పాటు చేసి ఏవరైనా మతాంతర వివాహాలు చేసుకున్నారా అని, వారికి రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు వారిని విడగొట్టే ప్రయత్నం చేస్తున్నదన్నారు. పర్యావరణ అంశాలను సైతం ఈ మహాసభల్లో చర్చకు రానున్నాయన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.శివకుమారి, ఎస్కె మస్తాన్‌బీ, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.వి.సుబ్బమ్మ, కె.పద్మ, రూరల్ అధ్యక్షురాలు ఎస్.వరలక్ష్మి, ఐద్వా సంఘం సీనియర్ నాయకురాలు ఎ.రమమ్మ పలువురు ఐద్వా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభలో అపశృతి


కందుకూరులో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సభలో అపశృతి చోటుచేసుకుంది. కందుకూరు పట్టణంలో కాలువలో పడి ఏడుగురు మృతిచెందారు. మరో అరుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి చంద్రబాబు నాయుడు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. సభ రద్దు చేసుకున్నారు. ఈసంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..

- కాలువలో పడి ఏడుగురు మృతి
- మృతుల కుటుంబానికి రూ.10లక్షలు
- సభ రద్దు
- నాయకుల నిర్లక్ష్యమే కారణం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి
ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బుధవారం నెల్లూరు జిల్లాలోని కందుకూరు పట్టణంలో పర్యటించారు. తాడేపల్లి నుంచి సింగరాయకొండకు వచ్చిన ఆయనకు టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. మధ్యాహ్నం 3గంటలకు సింగరాయకొండలో ప్రారంభమైన కాన్వాయ్ రాత్రి 7గంటలకు కందుకూరు పట్టణానికి చేరుకుంది. కందుకూరు పట్టణ టిడిపి నాయకులు ఇంటూరి నాగేశ్వరరావు, ఇంటూరి రాజేష్ నేతృత్వంలో పోటా పోటీగా జనసమీకరణ చేశారు. భారీగా జనం తరలొచ్చారు. రాత్రి 8గంటలకు కందుకూరు పట్టణంలోని ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. టిడిపి నాయకులు ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహించారు. భారీగా జన సమీకరణ చేసిన చిన్న ప్రాంతంలో బహిరంగ సభ పెట్టారు. చంద్రబాబు వాహనం ముందుకు రావడంతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. దీంతో ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద ఉన్న గుండుమకట్ట కాలువలో 12మంది పడ్డారు. డ్రెయినేజీ వాటర్ ప్రవహిస్తోండడంతో అందరూ నీటమునిగారు. ఈ సంఘటన తెలియగానే చంద్రబాబు సభను నిలుపుదల చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న అందరినీ హుటా హుటిన కందుకూరులోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్సపొందుతూ ఏడుగురు మృతిచెందారు.

మృతుల వివరాలు..
గుడ్లూరు మండలం, అమ్మవారి పాళెంకు చెందిన కొండయ్య, కందుకూరుకు చెందిన కె.రాజా, ఉలవపాడు మండలం, ఆత్మకూరుకు చెందిన రవీంద్రబాబు, ఉలవపాడు మండలం, వరుగుచేనుపాళెంకు చెందిన యాటగిరి విజయ, కందుకూరుకు చెందిన కలవకూరి యానాది, కందుకూరుకు చెందిన దేవినేని రవీంద్రబాబు, మరొకరి పేరు తెలియదు. ఆస్పత్రిలో మృతిచెందాడు. వీరు కాకుండా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మరో ఆరుగురు చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న చంద్రబాబునాయుడు ఆస్పత్రికెళ్లి బాధితులను పరామర్శించారు. సంఘటన జరిగిన కాలువను పరిశీలించారు. అనంతరం ఆయన బహిరంగ సభ వద్ద మాట్లాడుతూ ఈ సంఘటన బాధాకరమైందని, ముఖ్యంగా ఒక్కో కుటుంబానికి పార్టీ తరపున రూ.10లక్షలు అందిస్తామని ప్రకటించారు. వారి కుటుంబంలోని పిల్లలకు ఎన్‌టిఆర్ ట్రస్టు ద్వారా విద్యనందిస్తామన్నారు. గాయపడిన వారికి పార్టీ తరపున ఆర్థికసాయం అందజేస్తామన్నారు. మృతి చెందిన వారికి పార్టీ నాయకులు దగ్గరుండి అంత్యక్రియలు నిర్వహిస్తారని ప్రకటించారు. కార్యక్రమాన్ని సంతాప సభగా జరుపుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సభలు రద్దు చేశారు.




చంద్రబాబు సభలో అపశృతి కారణంగా మృతిచెందిన వారి మృతదేహాలు

రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా

గుంటూరు రేంజ్ డిఐజి సిఎం త్రివిక్రమ్ వర్మ



ప్రజాశక్తి-పొదలకూరు,
జిల్లాలో ఇటీవల జరిగిన వరుస హత్యలను దష్టిలో ఉంచుకొని రౌడీషీటర్ల పైన ప్రత్యేక దష్టి పెట్టామని, దీంతో జిల్లాలో నేరాలు అదుపులో ఉన్నాయని గుంటూరు రేంజ్ డిఐజి త్రివిక్రమ్ వర్మ పేర్కొన్నారు. బుధవారం పొదలకూరు సర్కిల్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. స్టేషన్లోని రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో క్రైమ్ అదుపులో ఉందన్నారు. హత్యలు, ఫోక్సో, హత్యాయత్నం కేసులకు సంబం ధించిన ఛార్జ్ షీట్లను వేశారన్నారు. గంజాయి, మాదకద్రవ్యాలు, అసాంఘిక కార్యక్రమాలను పై ఉక్కు పాదం మోపుతు న్నామన్నారు. ఎక్కువగా హత్యలు, ఫోక్సో కేసు నిందితుల కదలికపై, 498 కేసులు పై దష్టిపెట్టామన్నారు. ఇందుకోసం గ్రామస్థాయిలో మహిళా పోలీసులు వాటిపై చొరవ చూపేలా నిఘా ఉంచామన్నారు. మనీ లోన్ యాప్స్, సైబర్ క్రైమ్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రేంజ్ పరిధి లోని ఐదు జిల్లాలలో, ఒక్కో జిల్లాలో రెండు సార్లు చొప్పున, ప్రత్యేక రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసుకొని క్రైమ్ రేట్ నెల నెలకి తగ్గేలా చూస్తున్నామన్నారు. నెల్లూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, కావలి స్టేషన్లో క్రైమ్ ఎక్కువగా ఉందన్నారు. మహిళా రక్షణకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. తొలుత ఆయన పోలీస్ స్టేషన్ ఆవరణలోని వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఎస్పి విజయారావు, ఎఎస్పి హిమవతి, నెల్లూరు రూరల్ డివిజన్ పరిధిలోని సిఐలు ఉన్నారు.

చంద్రబాబు సభలో అపశృతి బాధాకరం

మృతుల కుటుంబాలకు సిపిఎం సంతాపం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సభలో అపశృతి చోటుచేసుకుంది. కందుకూరు పట్టణంలో కాలువలో పడి ఏడుగురు మృతిచెందారు. మరో అరుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుల కుటుంబాలకు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ బుధవారం ఒక ప్రకటనలో సంతాపం తెలియజేశారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

'విఎస్‌యు'లో రాష్ట్ర స్థాయి శిక్షణ



ప్రజాశక్తి -వెంకటాచలం : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సంయుక్తంగా రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్స్ కి ఎడ్యుకేషన్ స్కిల్స్ , ఇంటెన్షిప్ పై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాయి.ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ సచి వులు డాక్టర్ పి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉన్నత విద్యా మండలి అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ సివిఎస్ భాస్కర్ , టెక్నికల్ కోఆర్డినేటర్ దినేష్ ఇ డి యు స్కిల్ టీమ్ మెంబర్స్ దీక్షిత , శివకుమార్ నోడల్ ఆఫీసర్ అనిల్ , ఎ జ్యోత్స్న పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లో తనిఖీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : రేషన్ పంపిణీలో అవినీతి అక్రమాలను సహించేది లే దని నెల్లూరు డివిజన్ ఆర్డీఓ మలోల హెచ్చరించా రు. బుధవారం ఆయన తా సిల్దార్ హమీద్, సిఎస్డిటి జ గదీష్, ఆర్ఐ సునీల్ లతో కలసి తోటపల్లిగూడూరు మండలం పేడూరు, నరు కూరు గ్రామాల్లోని 19, 2 నంబర్ల రేషన్ దుకాణాల ను తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా ఆర్‌డిఒ మాట్లాడు తూ డీలర్లు సమయ పాల న పాటించాలని సూచించారు. అనంతరం ఆర్‌డిఒ బియ్యం నిల్వలను స్టాక్ రిజిస్టర్‌లని పరిశీలిం చారు. నరు కూరు, పేడూరు విర్వోలు వరిగొండ సురేంద్ర, చలప తి ఉన్నారు.

పొదలకూరు : కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ యం. వి. సుధాకర్ పొదలకూరులోని రేషన్ షాపు నెంబర్: 55 57 లను తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో రేషన్ షాపుల పనితీరు, నిత్యావసర సరుకుల నాణ్యత, పంపిణీ పట్ల కార్డుదారులకు అవగాహన కల్పించారు.

ట్యాబ్‌లు పంపిణీ

తోటపల్లిగూడూరు : మండలంలోని కోడూరు పంచాయతీ చెన్నపల్లిపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఉపాధ్యాయులు ఫణి కుమార్ ఆధ్వర్యంలో, ప్రధానోపాధ్యాయులు శ్రీమతి రూప పర్యవేక్షణ లో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక వైసిపి నాయకులు, ఉప సర్పంచ్ కావల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుడ్లూరు : మండలంలోని గుడ్లూరు హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలోనే ఇలాంటి కార్యక్రమాలు ఎవరు చేయలేదని ఆ ఘనత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కు తుందని కొని ఆడారు. ఈ క్యాబ్‌ల ద్వారా విద్యార్థులకు మరింత విజ్ఞానం పెరుగు తుందని చెప్పారు. తద్వారా విద్యార్థులు అన్ని రంగాల్లో దూసుకొని పోయి అభివద్ధి చెందుతారన్నారు. డిప్యూటీ డీఈవో, జెడ్‌పిఇసి, తహశీల్దార్, ఎంపిడిఒ, ఎంపిపి, మండలంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

విద్యార్థుల నిరసన

ప్రజాశక్తి -పొదలకూరు : మండలంలోని మరుపూరు వద్ద బుధవారం విద్యార్థులు ఆర్‌టిసి బస్సులను నిలిపి నిరసన తెలిపారు. మరుపూరు నుంచి అనేక మంది విద్యార్థులు నిత్యం నెల్లూరు, పొదలకూరు కు చదువు నిమిత్తం ప్రయాణాలు చేస్తుంటారు. ఉచిత పాసులే కదా అని చాలా బస్సులలో విద్యార్థులను ఎక్కించుకోవడం లేదు. దాంతో పలువురు విద్యార్థులు నిత్యం స్కూళ్లకు, కాలేజీలకు ఆలస్యంగా వెళ్లాల్సి వస్తోంది. దీంతో విద్యార్థులు బుధవారం మరుపూరు బస్టాండ్ వద్ద రోడెక్కారు.. బస్సులకు అడ్డంగా నిలబడి బస్సులను కాసేపు నిలిపివేసి నిరసన తెలిపారు. ఆర్‌టిసి ఉన్నతాధికారులు స్పందించి బస్సులను మరుపూరు వద్ద ఆపేలా చర్యలు తీసుకోవాలన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సభ్యత్వ నమోదు

నెల్లూరు : రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30 వ డివిజన్ వైయస్సార్ నగర్ నందు భవన నిర్మాణ కార్మికులు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రూరల్ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి కొండా ప్రసాదు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘంలో ప్రతి కార్మికుడు సభ్యుడిగా చేరాలని పిలుపు నిచ్చారు. వైఎస్ఆర్ నగర్ సిపిఎం శాఖ కార్యదర్శి కండె కోటేశ్వరరావు, స్థానిక భవన నిర్మాణ సంఘం నాయకులు వాసుదేవరావు, ప్రకాష్ చెన్నారావు,నారాయణ, ఉమాల్, రమేష్, జనార్ధన్, పాపారావు పాల్గొన్నారు.

తొలగించిన పింఛన్లు పునరుద్ధరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు
తొలగించిన పింఛన్లు పునరుద్ధరించాలని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. నగర నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వరపురం 53/1 సచివాలయం ఎదుట సిపిఎం 53వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో పింఛన్ల నిలిపివేతకు నిరసనగా ధర్నా చేశారు. ఈ సందర్భంగా కత్తి శ్రీనివాసులు మాట్లాడారు. నగరంలోని ఒక్కొక్క డివిజన్లో 90 నుంచి 130 పింఛన్ల వరకు కుంటి సాకులు చూపించి నిలిపివేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పింఛనుదారులకు నోటీసులు అందజేశారన్నారు. ఈ చర్యల వల్ల పింఛనుదారులందరూ తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారన్నారు.కరెంటు చార్జీలు పెంచి ఆ బిల్లును సాకుగా చూపించి పింఛన్లు నిలిపివేయడం ఎంత మేరకు సబబని అని ప్రశ్నించారు. పింఛన్లు యథాతథంగా కొనసాగించాలని 30వ తేదీ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం సచివాలయం సెక్రటరీకి వినతి పత్రం అందజేశారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, శాఖ కార్యదర్శి నక్క వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు షకీలమ్మ, భార్గవి, ధనమ్మ, సుశీలమ్మ, బాబి, శ్రీనివాసులు,సుబ్రహ్మణ్యం, రమేష్ పాల్గొన్నారు.

5,6 డివిజన్లు : సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 5 ,6 డివిజన్ల సచివాలయాల దగ్గర నిరసన ధర్నా జరిగింది. అనంతరం అధికారులకు అర్జీ అందజేశారు. నగర కమిటీ సభ్యులు నరసింహ మాట్లాడారు. కుంటి సాకులు చెబుతూ పింఛన్లు తొలగించడం దారుణమన్నారు. కార్యక్రమంలో 5,6 డివిజన్ల శాఖ కార్యదర్శి కే చంగయ్య, చిరంజీవి, నాగరాజు, తిరుపాలు సుందర్ రాజన్, రవి ,అహ్మద్ పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాశక్తి-నెల్లూరు : ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ నగరంలోని ఆర్‌టిసి రీజనల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ఆర్‌టిసి విశ్రాంత ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా బుధవారం ధర్నా చేపట్టారు. ఆర్‌టిసి రిటైర్డు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు చంద్రమౌళి, కార్యదర్శి ఎంఆర్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

రామశేషయ్య ఆదర్శప్రాయుడు



ప్రజాశక్తి-నెల్లూరు : ప్రపంచ దేశాలల్లో చేనేత వ్యాపారం చేస్తూ వ్యాపారవేత్తగా పేరిన్నక గాంచిన పముజుల రామశేషయ్య నిరాడంబరమైన జీవితం గడిపారని, అటువంటి వ్యక్తి నేటితరానికి ఆదర్శప్రాయుడని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. మోహన్‌రావు అన్నారు. మనుబోలు మండలం, మడమనూరు గ్రామంలో ఈ నెల 10వ తేదిన రామశేషయ్య తుదిశ్వాస విడిచారు. బుధవారం ఆ గ్రామంలో జరిగిన కర్మక్రతువుల కార్యక్రమానికి హాజరైన సిపిఎం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఎం.మోహన్‌రావు మాట్లాడుతూ పముజుల సుబ్బరామయ్య, లక్ష్మీదేవమ్మ గార్ల రెండవ సంతానమైన పముజుల రామశేషయ్య సాధారణ చేనేత కార్మిక కుటుంబంలో జన్మించినప్పటికీ చేనేత కార్మికునిగా మగ్గం నేస్తూ అంచలంచలుగా ఎదిగారన్నారు. నగరంలోని డావ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ట్రస్టులో జరిగే మెడికల్ కాంపుకు ఐదు లక్షల రూపాయలు ఆ కాంపుకు భూరి విరాళం అందించారన్నారు. ఆయన వామపక్ష అభిమాని, ఆయన ప్రతి రూపాయిని చాలా విలువగా చాటుకున్న మహెూన్నత వ్యక్తి పముజుల రామశేషయ్య అని కొనియాడారు.

ట్రాక్టర్ కిందపడి బాలిక మృతి

ప్రజాశక్తి -పొదలకూరు : ట్రాక్టర్ కింద పడి బాలిక మృతిచెందిన సంఘటన మండలంలోని వరదాపురం గ్రామంలో బుధవారం జరిగింది. తాడిపర్తి గ్రామ పంచాయతీ లో చెత్తతోలే ట్రాక్టర్ వరదాపురం సమీపంలో హరి అనే డ్రైవర్ ట్రాక్టరు నడుపుతుండగా ఈ ఘటన జరిగింది. నెల్లూరు రూరల్ మండలం ఎల్లంటికి చెందిన 12 ఏళ్ల బాలిక వారి తల్లిదండ్రులతో కలిసి బైక్ పై సంగం వెల్తుండగా వరదాపురం గ్రామ సమీపంలో కుక్క అడ్డురావడంతో సడన్ బ్రేక్ వేయగా ద్విచక్ర వాహనం వాలి పాప కింద పడింది. ట్రాక్టరు వేగంగా వచ్చి పాపను ఢీ కొట్టినట్లు చెపుతున్నారు.

రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్లలో జరుగుతున్న అభివద్ధి పనులను వేగవంతం చేయాలని కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. స్థానిక 45వ డివిజన్ రామ్మూర్తి నగర్ ప్రాంతంలో జరుగుతున్న సి.సి రోడ్డు ప్యాచ్ వర్క్ ను కమిషనర్ బుధవారం పరిశీలించారు. నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు ఆర్థిక చేయూత : కలెక్టర్



ప్రజాశక్తి-నెల్లూరు : పేదలకు ఆర్థిక తోడ్పాటు అందించేందుకు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, ఆ పథకాల అమలుకు సంబంధించి విరివిగా రుణాలు మంజూరు చేసి వారికి ఆర్థిక స్వావలంబన కల్పించేలా బ్యాంకర్లు కషి చేయాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా సంప్రదింపుల కమిటీ (డి.సి.సి), జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం (డి.ఎల్.ఆర్.సి) నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ముందుగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ కుమార్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బ్యాంకుల కార్యకలాపాలని వివరించారు. ఆర్.బి.ఐ ఎల్.డి.ఓ నాగప్రవీణ్, నాబార్డు డిడిఎం రవి సింగ్, డీఆర్డీఏ పిడి సాంబశివారెడ్డి, మెప్మా పిడి రవీంద్ర బాబు, జడ్పీ సిఈఓ చిరంజీవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు, మత్స్య శాఖ జేడి నాగేశ్వరరావు, జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బారెడ్డి, ఏపీ ఎం ఐ పి పిడి శ్రీనివాసరావు, ఎన్డిసిసి బ్యాంకు సిఈఓశంకర బాబు, తిరుపాల్ రెడ్డి ఉన్నారు.

పర్వతరెడ్డికి సన్మానం



ప్రజాశక్తి-నెల్లూరు : నార్త్ అమెరికా తెలుగు అసోసియేషన్ (నాటా) వారు ఎపి పరిధిలో నాటా సేవా డేస్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా జిల్లాకు సంబంధించిన నిడుగుంట పాలెం గ్రామ వాసి ప్రేమ్ సాగర్ రెడ్డి అమెరికాలో 50 కు పైగా హాస్పిటల్స్ ను నిర్వహిస్తూ భారతదేశం గర్వించదగిన వ్యక్తి గా అమెరికాలో గుర్తింపు పొందారు.ఇప్పటికే ప్రేమ్ సాగర్ రెడ్డి తన సొంత గ్రామమైన నిడుగుంట పాలెంతోపాటు ఎపిలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు విపిఆర్ ఫంక్షన్ హాల్లో ప్రేమ్ సాగర్ రెడ్డికి విశ్వ వైద్య విభూషణ్ అవార్డును ప్రదానం చేశారు.ఇందులో భాగంగా నెల్లూరు రెడ్ క్రాస్ చైర్మన్, కష్ణ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని ప్రేమ్ సాగర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు సత్కరించారు.

తడి, పొడి చెత్తను సేకరించండి

ప్రజాశక్తి-నెల్లూరు : నగర వ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దష్టి సారించి స్వచ్ఛ నెల్లూరు సాకారానికి కషి చేయాలని అధికారులు, సిబ్బందిని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 20వ డివిజన్ వనంతోపు ప్రాంతంలో అధికారులతో కలిసి కమిషనర్ బుధవారం పరిశీలించారు. స్థానికంగా ఉన్న వివిధ వీధుల్లో డ్రైను కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని, దోమల నిర్మూలనకు మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్ చేజర్ల మహేష్, నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ ఉన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం

నెల్లూరు : నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వివిధ డివిజనుల్లో జరుగుతున్న అభివద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని కమిషనర్ శ్రీమతి హరిత ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో వివిధ అభివద్ధి పనుల పురోగతిపై సమీక్షా సమావేశాన్ని ఇంజనీరింగ్ విభాగం అధికారులతో బుధవారం నిర్వహించారు. సూపరింటెండింగ్ ఇంజినీర్ సంపత్ కుమార్, ఈ.ఈ సంజయ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జనరల్ బాడీ ఎన్నికలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఇందు కూరుపేట తాలూకా యూనిట్ జనరల్ బాడీ ఎన్నికలు జరిగాయి. తోటపల్లి గూడూరు, ఇందుకూరుపేట మండ లాలకు సంబంధించి జరిగిన ఎన్నికలకు ఎన్నికల అధికారిగా ఎంపిడిఒ కన్నం హేమలత, కె హేమలత, పరిశీలకులుగా ఎ. అనిల్ కుమార్ వ్యవహరించారు. అధ్యక్షులుగా ఎన్. పవన్ కుమార్, ఉపాధ్య క్షులుగా డి.మయూర్ కుమార్ రెడ్డి, కార్యదర్శిగా జె. విజిత, సంయుక్త కార్యదర్శిగా ఎన్. లక్ష్మీ నరసింహ కుమార్, కోశాధి కారిగా ఏ. మల్లికార్జున రావు, కౌన్సిలర్లుగా ఎ అజయ్ కుమార్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్‌గా ఆర్. వరలక్ష్మి ఏకగ్రీ వంగా ఎన్నుకొన్నారు.

ముగ్గుల పోటీలు

నెల్లూరు : నగరంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులకు ఎస్ఎఫ్ఐ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గులు ఆటల పోటీలను నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ ఆటల పోటీలల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డివైఎఫ్ఐ ఐద్వా కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విజేతలకు ఎస్ ఎఫ్ ఐ రూరల్ కమిటీ బహుమతులు అందజేశారు. రూరల్ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు సుకుమార్ మాట్లా డుతూ విద్యారంగ సమస్యలు పై ఇంటర్మీడియట్ గవర్నమెంట్ కళాశాలకు మౌలిక వసతులు, విద్యార్థులకు చదవడానికి పుస్తకాలు సైతంఅందజేయకపోవడం సిగ్గు చేటన్నారు.

విత్తనాలు పంపిణీ

ఉలవపాడు : మాండుస్ తుపాన్ వల్ల మండలం కరేడు పరిధిలోని అలగాయపాలెం గ్రామంలో 103.05 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు అంచనా వేశారు. బుధవారం విత్తన పంపిణీ కార్యక్రమం అలగాయ పాలెం ప్రజా గ్రామంలో గ్రామ మండల పరిషత్ అర్ధ అధ్యక్షులు వాయల మస్తానమ్మ, చెవురి వెంకటేశ్వర్లు, సర్పంచ్ చేతుల మీదుగా జరిగింది.



సిపిఎం జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ మండలం దొంతాలి గ్రామంలో సిపిఎం జెండా ఆవిష్కరణ నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీపతి వెంకయ్య ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేపట్టారు. సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేడు సమాజంలో తీవ్రమైనటువంటి అసమానతలు నెలకోని ఉన్నాయని దీనికి కారణం నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్నటువంటి విధానాలేన్నారు. సమాజ మార్పు కోసం ప్రతి కార్యకర్త కషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, ముత్యాల నాగయ్య, శాఖ కార్యదర్శి శ్రీపతి దయాకరు, కొర్ర పాపయ్య, కొర్ర అంకయ్య, శ్రీపతి చిన్న వెంకయ్య, జోగి శ్రీనివాసులు, చెప్పండి శ్రీపతి వరదయ్య పాల్గొన్నారు.

104 వైద్య సేవలు



ప్రజాశక్తి-దగదర్తి : మండల పరిధిలోని ఉలిచగుంట పాలెం పంచాయతీలో వైసిపి గ్రామ నాయకులు సిహెచ్ వరుణ్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్రజలకు 104 వైద్య సేవలు అందించారు. అనంతరం రోగులకు వైద్య పరీక్షలు చేశారు. సుగర్, బిపి రక్త పరీక్షలను కాళ్ళ నొప్పులు జ్వరం తదితర పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ వైసిపి అధికారంలో వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక నాయకుడని కొనియాడారు. అంతేగాక ప్రజలకు మంచి వైద్యం అందించాలని ఉద్దేశంతో ప్రతి సచివాలయం పరిధిలోని హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో దగదర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి, విజరీం మల్లేశ్వరరావు, ఎఎన్ఎంలు, ఆశ వాలంటీర్లు, 104 సిబ్బంది, గ్రామస్తులు మంచు రమణయ్య, యలమంధయ చెంచరత్నం పాల్గొన్నారు.

టిడిపి నాయకుల పరామర్శ



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కంసముద్రం గ్రామంలో ఇటీవల మృతి చెందిన టిడిపి నాయకులు మల్లు రమణారెడ్డి కుటుంబ సభ్యులను బుధవారం టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళి కన్నబాబు వారి నివాసానికి వెళ్లి కుమారుడు వెంకటేశ్వర్లు రెడ్డి కోడలు స్వాతిరెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారివెంట మండల టిడిపి అధ్యక్షులు ఆరికట్ల జనార్ధననాయుడు, ఎఎస్‌పేట మండల టిడిపి అధ్యక్షులు అబ్బూరి రమేష్‌నాయుడు, నాయకులు ఎలగాల వెంకటేశ్వర్లు యాదవ్, యువత నాయకులు చంద్రబాబు నాయుడు, స్థానిక నాయకుడు సౌలు, ఆనంద్ తదితరులున్నారు.

టివిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని గుండెమడకల దేవదానం హాస్పిటల్‌లో టి.వి. ఎస్. మెమోరియల్ చారిటి బుల్ ట్రస్ట్ చైర్మన్ తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన బుధవారం జరిగిన సభలో సమావేశంలో డాక్టర్. ఎన్. ప్రభాకర్‌నాయుడు, ట్రస్ట్ వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌నాయుడు మాట్లాడుతూ ట్రస్ట్‌చైర్మన్ తోట.వెంకటేశ్వర్లు ఈ ట్రస్ట్‌ను వారి తండ్రి జ్ఞాపకార్థం 2019వ సంవత్సరంలో స్థాపించారన్నారు. అప్పటినుండి అప్రతిహతంగా, నిరంతరం కావలి, పట్టణ పరిసర ప్రాంతాలలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. కోవిడ్ కష్టాలలో వలస కార్మికులకు ఆహారం అందించడం చేస్తున్నారన్నారు. కోవిడ్ కాలంలో భౌతిక దూరం పాటించడానికి చిహ్నంగా ఆర్‌టిసి బస్టాండ్ వద్ద గొడుగులు పంపిణీ చేయడం, హాస్టల్ విద్యార్థులకు 10వ తరగతి మెటీరియల్ అందించడం చేపట్టారన్నారు. పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం, వికలాంగులకు ట్రైస్కూల్స్ అందజేయడం, వయోవృద్ధులకు దుప్పట్ల పంచడం మొదలగు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారని తెలియజేశారు. సెక్రటరీ గాదిరెడ్డి.హరనాథ్, కోశాధికారి వేమూలపాటి.మాధవ, బీస్ గౌరవాధ్యక్షులు నాగిశెట్టి.శ్రీనివాసరావు, కావలి స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు ఎస్.కె.ఖాదర్ బాషా, తదితరులున్నారు.

'ఉపాధి' పనులు పెంచాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని జరిగే ఉపాధి హామీ పథకం పనులు పెంచి ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. బుధవారం స్త్రీ శక్తి భవనంలో ఉపాధి హామీ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ప్రతి రోజు హాజరు వేసి అందరికీ పని కల్పించాలన్నారు. ముఖ్యంగా కొంత మందికి ఆధార్ వెరిఫికేషన్ పెండింగ్‌లో ఉన్నాయని వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎపిఒ శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

వైద్య సిబ్బందితో సమీక్ష



ప్రజాశక్తి-సంగం : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎంపిడిఒ గోపి, డాక్టర్ ప్రతిమ, వైసిపి నాయకులు రఘునాథరెడ్డిలు మండలంలో కోవిడ్ అప్రమత్తతపై వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాలలో కోవిడ్ జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తూ కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని వారికి తెలియజేశారు. డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, గాంధీజన సంఘం సర్పంచ్ చందన్ కుమార్, కోలగట్ల వైసిపి నాయకులు శ్రీనివాసులు రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి దేవప్రసాదు పాల్గొన్నారు.

సంగమేశ్వరాలయంలో పూజలు

ప్రజాశక్తి-సంగం : స్థానిక శ్రీ కామాక్షీదేవి సమేత సంగమేశ్వరాలయాన్ని తెలుగు గంగ ఎస్ఇ హరినారాయణరెడ్డి, ఇఇ అనిల్‌కుమార్‌రెడ్డిలు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గోపాల కృష్ణమూర్తి వారిని ఆలయ మర్యాదలతో సత్కరించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో డిఇ, ఎఇ, బ్యారేజీ నిర్వాహకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-జలదంకి : పాలిచర్ల విజయకుమార్ రెడ్డి మతి చెందిన విషయం విధితమే. మండల వైసిపి కన్వీనర్ చేవూరు జనార్ధన్ రెడ్డిని ఎంపిడిఒ శ్రీధర్ బాబు బుధవారం పరామర్శించారు. అనారోగ్యంతో మృతి చెందిన విజయకుమార్ రెడ్డి కుటుంబానికి మండల నాయకులు గుర్రం ధనుష్‌చౌదరి సంతాపం తెలియజేశారు.

సొంత నిధులతో హైవేపై గుంతలు పూడ్చివేత..



ఎంపిటిసి నాగరాజు

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని పోతిరెడ్డిపాలెం ముంబయి రోడ్డుపై గుంతలు పడి ఉండడంతో సర్పంచి సొంత నిధులతో దానిని పూడ్చారు. సొంత గ్రామంలోని రోడ్డు అధ్వానంగా ఉండడంతో విధంగా గ్రామం వారిది సెంటర్ నుంచి పాత హరిజనవాడ అంబేద్కర్ బొమ్మ వరకు రోడ్డు పరిస్థితి అధ్వానంగా ఉంది. ఎటువంటినా గుంతలతో అస్తవ్యస్తంగా ఉంది. ఈ రోడ్డుపై గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతున్నారు. బైక్‌పై వెళ్లేవారు వర్షాకాలంలో గుంతలలో పడి గాయాలపాలయ్యారు. వర్షపు నీటితో గుంటలు నిండి ఉంటున్నాయి. గ్రామస్తులు గ్రామ సర్పంచికి మా రోడ్డు కూడా పూడ్చాలని విన్నవించుకున్నారు. కొద్దిరోజులు క్రితం గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన కోవూరు శాసనసభ్యులు ప్రసన్నకుమార్ రెడ్డి దృష్టికి గ్రామస్తులు రోడ్డు పరిస్థితిని దృష్టికి తీసుకెళ్లారు. ఎంఎల్ఎ ఈ రోడ్డు వేసే పరిస్థితి లేదని తేల్చి చెప్పేశారు. ఎమ్మెల్యే ఈ విధంగా చెప్పడం గ్రామస్తులు ఒకసారిగా అవాక్కయ్యారు. అనేక ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు పోతిరెడ్డి పాలెం వైసిపి మండల కన్వీనర్ గ్రామస్తుల తిరిగే రోడ్డు గుంతలు పూడ్చే దిక్కు లేదు గాని నేషనల్ హైవే పై పడి ఉన్న గుంతల్ని ఆయన సొంత నిధులతో పూడు స్తున్నామని చెప్పారు. సొంత నిధులతో గ్రామానికి సంబంధించిన రోడ్లను కూడా పూడ్చాలని గ్రామ సర్పంచ్‌ని ఎంపిటిసి యద్దలపూడి నాగరాజు ప్రశ్నించారు.

ఎఇ కుమార్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి-కావలి : కావలి డివిజన్ పరిధిలోని కావలి మండలం రూరల్ ఎలక్ట్రికల్ ఎఇగా విధులు నిర్వహిస్తున్న కె.కుమార్ సాధారణ బదిలీపై నెల్లూరు ఎస్‌పిఎంకు వెళ్తున్న సందర్భంగా తోటి సిబ్బంది బుధవారం ఆయనకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డి.ఇ.ఇ.విజయ్ కుమార్ రెడ్డి, టౌన్ డి.ఇ.ఇ.భానునాయక్, తోటి ఉద్యోగులు పాల్గొన్నారు.

బాలికకు నూతన వస్త్రాలు అందజేత

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన ప్రాంతంలో తల్లిదండ్రులు ఇద్దరూ లేని చిన్నారి 'మహిమ' సంరక్షణ బాధ్యతను సంయుక్త సేవా సంస్థ ద్వారా తీసుకున్న కావలి పట్టణం పద్మజ నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ కె.సుబ్బారెడ్డి – డాక్టర్.పి.పద్మజ దంపతులు బుధవారం ఆ చిన్నారికి తమ హాస్పిటల్‌లో నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సందర్భంగా నూతన వస్త్రాలు, స్నాక్స్ వస్తువులను వితరణ చేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, చిన్నారి మహిమ అమ్మమ్మ యశోద పాల్గొన్నారు.

చెట్టును ఢీకొన్న కారు

ప్రజాశక్తి-సంగం : మంగుళూరు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న కారు ప్రమాదవశాత్తు చెట్టును ఢీకొన్న ఘటన మండలంలోని కోలగట్ల వద్ద జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న 9 మందికి గాయా లయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ నాగార్జునరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను వెంటనే ఆత్మకూరు వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పలుచోట్ల విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



విద్యార్థికి ట్యాబ్ అందజేస్తున్న ఎంఎల్ఎ నల్లపరెడ్డి



వరికుంటపాడులో...



మర్రిపాడులో...

ప్రజాశక్తి-కోవూరు

నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా, అమ్మఒడి, గోరుముద్దతో పాటు విద్యార్థుల కు ఉజ్వల భవిష్యత్తుకోసం ట్యాబ్‌లను పంపిణీ చేసి, ఉన్నత శిఖరాలని అధిరో హించడమే సిఎం లక్ష్యమని మాజీ మంత్రి. కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేశారు. మండలంలోని 8వ తరగతి చదువు తున్న బాలబాలికలకు 678మందికి ట్యాబ్ లు పంపిణీ చేశారు, ఇప్పటికే గడప గడప లో 49వేల ఇళ్లను తిరిగినట్లు చెప్పారు, ఎవరూ కష్టపడి బాగా చదివితే వారికి రాత బాగుంటుందన్నారు. చదువు కోసం భారీగా ఖర్చు పెట్టి ఈ ట్యాబ్ లను సమకూర్చిన దేశంలో జగన్ ఒక్కరేనని అన్నారు. కార్యక్రమంలో డిఎబి చైర్మెన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, ఎఎంసి చైర్మెన్ పచ్చిపాల రాధా కష్ణా రెడ్డి, ఎబి చైర్మెన్ ప్రసాద్ రెడ్డి సొసైటీ చైర్మెన్ మల్లికార్జున రెడ్డి, ఎంపిపి పార్వతి, జెడ్‌పిటిసి శ్రీలత, వైస్ ఎంపిపి శివుని నరసింహులు రెడ్డి. ఎంపిడిఒ శ్రీహరి. తహశీల్దార్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల కేంద్రంలోని జెడ్‌పి హైస్కూల్లోని విద్యార్థులకు ఉదయగిరి నియోజకవర్గ ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు ఎన్నో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని గవర్నమెంట్ స్కూల్లో చదివే విద్యార్థులు ఏ కార్పొరేటర్ స్కూళ్లకు తీసుపోకుండా కార్పొరేటర్ స్కూళ్లను కూడా తలదన్నే విధంగా నాడు–నేడు పథకాలను ప్రవేశపెట్టి సిఎం జగన్మోహన్‌రెడ్డి పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నాడని తెలిపారు. గొప్పగొప్ప సాంకేతికను జోడించి పిల్లలకు అందుబాటులో ఉన్న ప్రతి అంశాన్ని వారికి పూర్తిగా అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ గానీ సాంకేతికతను గానీ అందించడంలో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనకు తానే సాటి అని కొనియాడారు. కార్యక్రమానికి మండల పరిధిలోని 8 జెడ్‌పి స్కూల్లు మూడు ఉన్నత పాఠశాలల నుండి 8వ తరగతి విద్యార్థులు 297 మందికి ట్యాబులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ విజయభాస్కర్ రావు, ఎంపిపి వెంకటలక్ష్మమ్మ, జెడ్‌పిటిసి రావెళ్ల నాగేంద్ర, సర్పంచ్ కొండిపోగు దిలీప్, వైసిపి మండల కన్వీనర్ బాల గురువారెడ్డి, తహశీల్దారు అబ్దుల్ హమీద్, ఎంఇఒ షేక్ షాబుద్దీన్, ఎస్ఐ బాల మహేంద్ర నాయక్, పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చిలకపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్‌లను సర్పంచ్ సిద్ధంరెడ్డి రమామోహన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం బైజూస్ సంస్థతో ఒప్పందం చేసుకొని విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తుందని, విద్యార్థులు చక్కగా వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాల న్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బొర్రా వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ సిద్ధంరెడ్డి రమామోహన్‌రెడ్డి, మండల వైసిపి నాయకులు సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ తాన్య, స్కూల్ చైర్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



వింజమూరులో...

ప్రజాశక్తి-వింజమూరు : పట్టణంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమానికి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతి పేద విద్యార్థినీ దృష్టిలో పెట్టుకొని వారు ఆర్థికంగా ఎదగాలని వారికి ట్యాబ్‌లు పంపిణీ చేయాలని సూచించినట్లు తెలిపారు. అందుకోసం సుమారు వింజమూరు మండలంలో 200 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. వైసిపి ప్రభుత్వం చదువుపట్ల పిల్లల పట్ల ఎంతో శ్రద్ధ చూపి వారి ఆర్థిక పురోగతికి తోడ్పడుతుందన్నారు. దేశంలోనే జగన్మోహన్ రెడ్డి విద్య కోసం చేస్తున్న ఖర్చు అంతా కాదని ఆయన తెలియజేశారు. ఆయనవెంట వైసిపి మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసరెడ్డి, సొసైటీ సొసైటీ అధ్యక్షులు జూపల్లి రాజా, ఎంఇఒ ఈ మాలకొండ రావు, ఎండిఒ ప్రసన్నకుమారి, మద్దూరి చిన్నికృష్ణ, తదితర నాయకులున్నారు.



ప్రజాశక్తి-సీతారామపురం : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి పేర్కొన్నారు. బుధవారం అయ్యవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు ట్యాబుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతన బోయిన దుగ్గయ్య, ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి-సీతారామపురం

ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే సిబ్బంది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అతిక్రమిస్తే చర్యలు తప్పవని నెల్లూరు టౌన్, కోవూరు సర్కిల్స్‌కి చెందిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ఐ ఎన్.వి. రాఘవయ్య హెచ్చరించారు. బుధవారం మండలంలోని రెండు ప్రభుత్వ మద్యం దుకాణాలలో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం రాపూరు, ఉదయగిరి సర్కిళ్లకు సంబంధించిన ప్రభుత్వ మద్యం దుకాణాలలో క్రాస్ చెకింగ్ చేస్తున్నామని అందులో భాగంగా బుధవారం ఉదయగిరి సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ మద్యం దుకాణాలను తనిఖీ చేస్తున్నామన్నారు. దుకాణంలో మద్యం బాటిళ్ల అమ్మకాలు జరిపిన నగదును లెక్కించామని, మద్యం దుకాణాల్లో అమ్మకాలు జరిపిన నగదును మరుసటి రోజు క్రమం తప్పకుండా సక్రమంగా బ్యాంకులో జమ చేయాలన్నారు. బ్యాంకులో జమ చేసిన నగదు రసీదులను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన సమయం ప్రకారం షాపులను నిర్వహించాలన్నారు. అదేవిధంగా రికార్డులలో వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తుండాలన్నారు. ప్రతి బాటిల్‌ను స్కాన్ చేసే అమ్మాలన్నారు. మద్యం బాటిళ్లను ఎంఆర్‌పి కంటే ఎక్కువకు అమ్మరాదని, అట్లు అమ్మినవారిపై చర్యలు తప్పవన్నారు. ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందితే వారి వివరాలను వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. స్థానికంగా ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాల్లో రికార్డులు నగదు సక్రమంగా ఉన్నాయన్నారు. మళ్లీ కోవిడ్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో సిబ్బంది మాస్కులను ధరించాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

బాబు పర్యటనకు దూరంగా మాజీ ఎంఎల్ఎ..?



ప్రజాశక్తి-అల్లూరు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పార్టీని బలోపేతం చేయాలని సంకల్పంతో గురువారం కావలికి వస్తున్న నేపథ్యంలో ఆయన పర్యటనకు అల్లూరు మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి దూరంగా ఉన్నట్లు పూర్తి సమాచారం. జమీందారీ వంశానికి చెందిన కాటంరెడ్డి కాంగ్రెస్ వాది. ఆ పార్టీ తరపున అల్లూరు నియోజకవర్గం నుండి 2 పర్యాయాలు ఎంఎల్ఎగా గెలుపొందారు. అలాగే వైఎస్ రాజశేఖర్ రెడ్డితో చాలా సన్నిహిత సంబంధాలు ఉండేవని, కాగా అప్పట్లో ఆయన పాదయాత్రకు భారీగా నిధులు సమకూర్చి వెన్నుదన్నుగా నిలిచారు. వైఎస్ మరణాంతరం ఆయనపై ఉన్న మమకారంతో వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తొలిసారిగా నెల్లూరు జిల్లాకు తీసుకొచ్చి కావలి నియోజకవర్గమంతా 76 విగ్రహాలు ఏర్పాటు చేశారు. కావలి సీటు వ్యవహారంలో ఇడుపులపాయలో జగన్‌తో పూర్తిగా విభేదించి వైసిపికి గుడ్ బై చెప్పారు. జగన్ పాదయాత్రతో సర్వేలన్నీ అనుకూలంగా ఉన్నా తొలిసారిగా రాష్ట్రంలో తిరుగుబావుట జెండాను ఎగురవేసి సమర శంఖం పూరించారని అభిమాన వర్గాలు పేర్కొన్నాయి. వెంటనే కార్యకర్తలతో సమావేశమై ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని అల్లూరు మండలంలో తనతండ్రి పేరుతో ఏర్పాటు చేసిన ఆదినారాయణపురం గ్రామం నుండి 2019లో ఎన్నికల ప్రచారానికి సమరశంఖం పూరించారు. చంద్రబాబు నుంచి నేరుగా పిలుపు రాగానే కావలి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి 81వేల పైచిలుకు ఓట్లను సాధించారని ఆయన వర్గీయులు తెలియజేశారు. ప్రచారానికి సమయం లేకపోయినా జగన్ గాలిలో విష్ణువర్ధన్‌రెడ్డికి అన్ని ఓట్లు రావడం చాలా గర్వకారణమని వ్యాఖ్యానించారు. ఎన్నికల అనంతరం పలు విభేదాల కారణంగా టిడిపి అధిష్టానం వద్ద పంచాయతీలు జరిగాయని వివరించారు. తదుపరి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న ఆయన్ను పక్కనబెట్టి మాలేపాటి సుబ్బానాయుడిని తెరమీదకు తీసుకొచ్చి నియోజకవర్గ బాధ్యతలు ఇచ్చారు. కాటంరెడ్డి వర్గీయులు పలు సందర్భాలలో బీద రవిచంద్రకు విష్ణువర్ధన్ రెడ్డికి ఎక్కడ కూడా పొంతన కుదరలేదని విభేదాలతో చాలా దూరం పెరిగింది. గడచిన ఎన్నికల్లో కొన్ని గ్రామాలకు చెందిన ప్రజలు ఆ సమయంలో క్రాస్ ఓటింగ్ వేస్తామంటూ ఆయన వద్దకు రాగా అలాగైతే అసలు ఓటే వేయొద్దని ఖరాకండిగా చెప్పారని అలాంటి వ్యక్తిత్వం ఉన్న గొప్ప వ్యక్తిని సంబోధించారు. కావలిలో కొంతమంది నేతలు ముఖం చాటేస్తే లోకల్ బాడీ ఎన్నికల్లో అధికార పార్టీని గట్టిగా ఎదుర్కొని నిలబడ్డారు. అలాంటి వ్యక్తికి టిడిపిలో ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలా అన్యాయమని పలువురు అంటున్నారు. జిల్లాలో కొంతమంది నేతల ఒత్తిడి కారణంగా అధిష్టానం అపాయింట్‌మెంట్లు కూడా ఇవ్వకుండా విస్మరించిందని వాపోతున్నారు. ఈ దఫా శాసనసభ ఎన్నికల్లో కావలి నుండి కచ్చితంగా పోటీ చేస్తామని ఆయన అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అలాగే కార్యాచరణ వచ్చే ఏడాది 2023 నుండి ప్రకటిస్తామని చెబుతున్నారు. అధికారం కోల్పోతే కొంతమంది నాయకులు ఏళ్ల తరబడి మొహం చాటేస్తారని కానీ మానేత అధికారం ఉన్న లేకపోయినా ఎప్పుడు ప్రజలతో ఉంటారని హర్షం వ్యక్తపరిచారు.



యశ్వంత్‌కు ఘన నివాళులు

ప్రజాశక్తి-కావలి

వైకుంఠపురంలో జనసేన పార్టీ కావలి అధికార ప్రతినిధి రిషికేష్ వాళ్ల అన్న, ఆర్ఎంపి డాక్టర్ హరిప్రసాద్ వాళ్ల పెద్ద కుమారుడు మన్నేపల్లి యశ్వంత్ పెద్దఖర్మ బుధవారం వైకుంఠపురంలోని వారి స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు పాల్గొని వారి ఘననివాళులర్పించారు. ఆత్మకూరు జనసేన ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్, జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, కావలి పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి, కావలి రూరల్ అధ్యక్షుడు వేంకయ్య, బిజెపి పట్టణ అధ్యక్షుడు కట్టుబోయిన బ్రహ్మానందం, నాయకులు తోట శేషయ్య, సుధీర్, శివకృష్ణ, బాలు, చంటి వర్మ, వెంకటేస్వర్లు, వేంకయ్య, లక్ష్మణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ పటిష్టతకు కృషి



మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీనివాసులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ పటిష్టంగా ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తమ విధులపై బాధ్యతగా వ్యవహరించాలని ఎంపిడిఒ సి.శ్రీనివాసులు తెలియజేశారు. బుధవారం ఆయన మండలంలోని నువ్వురుపాడు సచివాలయంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. ప్రస్తుతం సిబ్బంది సర్వీసులు క్రమబద్ధీకరించనందున, జీతాల బిల్ రిజిస్టర్, లీవు రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ ఆన్ డ్యూటీపై బయటకు పోయినపుడు తప్పనిసరిగా మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని, ప్రతిరోజూ మధ్యాహ్నం 3గంటల నుంచి 5గంటల వరకు స్పందన కార్యక్రమం తప్పనిసరిగా నిర్వహించి వాటిని ఎప్పటకప్పుడు పరిష్కరించాలని ఆయన తెలిపారు. తదుపరి రైతు భరోసా కేంద్రంను పి.ఎం.యాప్ ద్వారా తనిఖీ చేశారు. నూతనంగా నిర్మిస్తున్న సచివాలయం, రైతు భరోసా కేంద్ర నిర్మాణాలను పరిశీలించారు. వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ సరైన స్థలాన్ని గుర్తించి వెంటనే పనుల ప్రారంభానికి కృషి చేయాలన్నారు. అలాగే ఆగిపోయిన ఎస్‌డబ్ల్యుఎం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని గ్రామ సర్పంచ్‌ను, ఇంజనీరు సహాయకులు రాజశేఖర్‌ను కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి ప్రసన్న, అగ్రికల్చరల్ సహాయకురాలు ప్రవల్లిక, డిజిటల్ అసిస్టెంట్ వినీల్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలపై కావలి ఆర్‌డిఒ సమీక్ష



మాట్లాడుతున్న ఆర్‌డిఒ శీనానాయక్

ప్రజాశక్తి-అల్లూరు

మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశం మందిరంలో బుధవారం కావలి ఆర్‌డిఒ శీనా నాయక్ పోలేరమ్మ ఉత్సవాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 3వ తేదీ ఊరు ప్రజలు అలాగే 10వ తేదీ పేట ప్రజలు ఉత్సవాల నిర్వహిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. శానిటైజేషన్ చేపట్టి పారిశుధ్య మెరుగునకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఆయా మార్గాలలో వాహనాల రద్దీని తగ్గించేందుకు బారికేడులు, విద్యుత్, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ చెంచయ్య, ఎంపిడిఒ శ్రీదేవి, ఇఒపిఆర్‌డి పెంచల వీరేంద్ర, ఇఒ చిట్టిబాబు, సామంతుల సురేష్ రెడ్డి, అనంతరాజు బాలకృష్ణం రాజు తదితరులున్నారు.

టిడిపి నేత ఆత్మహత్యాయత్నం



చికిత్స పొందుతున్న పైడి హర్ష

ప్రజాశక్తి-కావలి : బోగోలు మండలం కడనూతల గ్రామానికి చెందిన తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పైడి హర్ష బుధవారం కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఇంటి ఎదురుగా పురుగుల మందు తాగి, ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. పురుగుల మందును తాగడం గమనించిన స్థానికులు కావలి పట్టణ ప్రభాకర్ నాయుడు హాస్పిటల్‌లో చేర్పించగా, అక్కడ చికిత్స పొంది, మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. ఈ సందర్భంగా హర్షను కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు, టిడిపి జాతీయ కార్యదర్శి బీద రవిచంద్రలు పరామర్శించారు. వైసిపి ఎంఎల్ఎ ప్రతాప్‌కుమార్‌రెడ్డి వేధింపులు తాళలేక ఎంఎల్ఎ నివాసం ఎదుట పురుగుల మందు తాగినట్లు బాధితుడు తెలిపాడు. ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కక్షపూరితంగా రౌడీషీట్ ఓపెన్ చేయించాడని ఆరోపించాడు. గతకొద్ది రోజులుగా తనను వివిధ కారణాలతో వైసిపి నేతలు వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆస్పత్రి వద్దకి చేరుకొని హర్షని పలువురు టిడిపి నాయకులు పరామర్శించారు.



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డి ఖాదర్‌పాషా

ఇంటిపన్ను వసూలుపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-సీతారామపురం

పంచాయతీ నిధుల సమీకరణకు ఇంటిపన్ను వసూలుపై సచివాలయం సిబ్బంది దృష్టి పెట్టాలని ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డి ఖాదర్‌పాషా పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బసినేనిపల్లి సచివాలయంలో సందర్శించిన ఆయన రికార్డులను, బయోమెట్రిక్ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాన్ని సక్రమంగా వినియోగిస్తూ, ఇంటి పన్నులను వసూలు చేసి పంచాయతీ ఆదాయానికి సహకరించాలన్నారు. సిబ్బంది వాలంటీర్లు బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.రవీంద్ర, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నివారించాలి

ప్రజాశక్తి-సంగం

సంగం పెన్నానది వద్ద టెన్ ఆంధ్రా నావెల్ యూనిట్ అధ్వర్యంలో పునీత్ సాగర అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక హై స్కూల్ ఎన్‌సిసి విద్యార్థులు బుధవారం ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పెన్నానది చుట్టుపక్కల ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. అనంతరం ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. నదులు, సముద్రాల వద్ద పరిశుభ్రంగా ఉండాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పునీత్ సాగర అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు.


నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి తాలూకా యూనిట్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్నికల అధికారిగా కావలి ఎపిజిఎ అధ్యక్షులు ఎన్.శ్రీనివాసరావు, ఎన్ శ్రీహరి, ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. వీరి సమక్షంలో కార్యవర్గానికి సంబంధించిన 15 పోస్టులకు 15 నామినేషన్లు వేశారు. ఈ నామినేషన్లు పరిశీలించిన అనంతరం ఉదయగిరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలియజేశారు. ఉదయగిరి తాలూకా అధ్యక్షులుగా ఎన్.కొండారెడ్డి, ఆరోగ్యశాఖ మర్రిపాడు సెక్రటరీగా ఎస్.కె.సర్దార్, గండిపాలెం పిఎస్‌సి కోశాధికారిగా కే.వెంకటసుబ్బయ్య, గండిపాలెం పిఎస్‌సి అసోసియేట్ అధ్యక్షులుగా రాజశేఖర్ రాజు, వరికుంటపాడు పిఎస్‌సి మహిళా జాయింట్ సెక్రెటరీగా నూర్జహాన్, ఐదుమంది ఉపాధ్యక్షులు ఐదుమంది జాయింట్ సెక్రటరీలు ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. వీరి చేత ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యవర్గం 2025 డిసెంబర్ 27 వరకు అనగా మూడు సంవత్సరాలు కొనసాగుతుందని ఆయన తెలియజేశారు. కార్యవర్గం ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి అన్ని విషయాలలో తగు నిర్ణయాలు సలహాలు సూచనలు ఇవ్వాలని తెలియజేశారు. కార్యవర్గ సభ్యులకు జిల్లా కార్యవర్గం తరపున, రాష్ట్ర కార్యవర్గం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.

కొనుగోలు కేంద్రంలో గిట్టుబాటు ధర



ప్రజాశక్తి-బిట్రగుంట

ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా అమ్ముకోవడం వల్ల ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర అందిస్తుందని బోగోలు మండల వ్యవసాయ అధికారిణి ఎస్.విజయలక్ష్మి పేర్కొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఈక్రాప్ట్ పంట నమోదు కార్యక్రమంపై గ్రామ రెవెన్యూ అధికారులకు, గ్రామ వ్యవసాయ సహాయకులకు అవగాహన కార్యక్రమాన్ని డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రైతులు పండించే పంటను ఈ క్రాప్ట్ విధానంలో అవకతవకలు లేకుండా పంట నమోదు కార్యక్రమం జాగ్రత్త తీసుకోవాలని, గ్రామ రెవెన్యూ అధికారులతో గ్రామ వ్యవసాయ సహాయకులు కలిసి సమన్వయంతో పోవాలని, ఈ పంటలో నమోదు చేసుకున్న రైతుకు ఇన్సూరెన్స్, పంట సబ్సిడీలు వంటివి ప్రభుత్వం నుంచి అందుతాయన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ స్టాటికల్ అధికారి ప్రసాద్, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

27నుంచి ఆధార్ మొబైల్‌క్యాంపు

ప్రజాశక్తి-జలదంకి : మండల పరిధిలో 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు మూడురోజుల పాటు ఆధార్ మొబైల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడిఒ ఎస్.శ్రీధర్‌బాబు ప్రకటనలో కోరారు. కావున ప్రజాప్రతినిధులు సచివాలయం సిబ్బంది విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలు విరివిగా ఆధార్ సేవలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.